RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే
దిన పత్రిక

పుస్తకం
అనేది నోరు తెరువని
ఓ గొప్ప ఉపన్యాసకుడు
మౌనం వహించిన మహాకవి
ఒంటరి తనాన్ని పోగొట్టే
గొప్ప స్నేహితుడు

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 196
బుధవారం, జూలై 01, 2026 , పేజీలు - 4 వెల : 2/-

## జూలై 2న తెలంగాణ కేబినెట్
# కీలక సమావేశం..

హైదరాబాద్, జూన్ 30:తెలంగాణ కేబినెట్ సమావేశం డేట్ ఫిక్స్ అయింది. జూలై 2 గురువారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్‌లోని డాక్టర్ బీ.ఆర్. అం బేద్కర్ తెలంగాణ సచివాలయం 6 వ అంతస్తులో ఈ భేటీ జరగనుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్య క్షతన ఈ కీలక సమావేశం జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామ కృష్ణారావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కేబినెట్ భేటీ నేపథ్యంలో ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖలు అజెండా రూపకల్పనపై కస ్రత్తు ముమ్మరం చేశాయి. ఈ సమావేశానికి



సంబంధించిన అజెండా అంశాలను సర్క్యులేషన్ ద్వారా ఆమోదించి వాటిని తెలుగు అనువాదంతో సహా సాధారణ పరిపాలన శాఖకు సమర్పించాల్సి ఉంటుంది. ఈ మేరకు నివేదికలను జూలై 1 న మధ్యాహ్నం 1:00 గంటల కల్లా ఖచ్చితంగా పంపాలని సీఎస్ ఆదేశించారు. ఒకవేళ ఎలాంటి అజెండా అంశాలు లేకపోయినా నిల్ రిపోర్టును పంపాలని స్పష్టం చేశారు. కేబినెట్ సమావేశం ముగిసే వరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్య దర్శిలు, ప్రధాన కార్యదర్శులు ఖచ్చితంగా తమ ప్రధాన కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

### భార్యాభర్తల మాటలు కూడా వింటారు..
# రేవంత్ రెడ్డి ఫైర్
### కేసీఆర్ మళ్లీ అధికారంలోకి



హైదరాబాద్, జూన్ 30:రైతు భరోసా నిధుల విడుదల సందర్భంగా కేసీఆర్‌పై, బీఆర్ఎస్ పాలనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే భార్యాభర్తల మాటలను కూ డా వింటారని.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహా రాన్ని గుర్తు చేశారు. బిడ్డ, అల్లుడు మాట్లా డుకున్న మాటలను కూడా కేసీఆర్ విన్నారని ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ రెడ్డి మాట్లాడారు. రైతు భరోసా నిధుల విడుదల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణను రూ. 8.11 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారని.. కాళేశ్వరం ప్రాజెక్టు కమీషన్ల కోసమే నిర్మించారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్, రైతు రుణమాఫీ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, దళితులకు భూమి వంటి హామీల అమలులో బీఆర్ఎస్ విఫలమైందని విమర్శలు గుప్పించారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని.. దశలవారీగా రైతు భరోసా నిధులు అందజేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపైనా రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పిం చారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని చేశారు.

### తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో
# జూన్ 30వ తేదీ చీకటి రోజు
### : హరీశ్ రావు



హైదరాబాద్:తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో 2025 జూన్ 30వ తేదీ ఒక చీకటి రోజని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా పాశ ్మె లారం సిగాచి పరిశ్రమలో కూలి కోసం వలస వచ్చిన 54 మంది పేద కార్మికులు సజీవ దహనమైన ఘోర ఘటనకు ఏడాది పూర్తయిన సందర్భంగా ఆయ న స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ నియంత్రణ, పర్యవేక్షణ వైఫల్యం, సిగాచి యాజమాన్య నిర్లక్ష్యం కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోయారని విమర్శి ంచారు. ఘటన జరిగిన రోజున హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో ఉన్నా 20 కిలోమీటర్ల దూరంలోని ఘటన స్థలానికి సీఎం రేవంత్ రాకపోవడం, బాధిత కుటుంబాల కన్నీళ్లు తుడవకపోవడం హృదయవిదారకమన్నారు. విమర్శలు రావడంతో మరుసటి రోజు వచ్చారని విమర్శించారు. రేవంత్ రెడ్డి మృతదేహాల సాక్షిగా ప్రతి కుటుంబానికి రూ. 1 కోటి ఇస్తానని ప్రకటించినా, ప్రభుత్వం తరపున కేవలం రూ. 1 లక్ష మాత్రమే ఇచ్చింది. కార్మికుల పీఎఫ్, ఈ ఎస్ఐ, లైఫ్ ఇన్స్యూరెన్స్, వైద్య ఖర్చులను కూడా పరిహారంలో చేర్చి ఆరోపించారు.

### కేసీఆర్ రైతు బాంధవుడు..
# మీరు ఎప్పటికీ రైతు ద్రోహే
### : సీఎంపై కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్, జూన్ 30: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్‌గా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఈరోజు(మంగళవారం) హైదరాబాద్ శిల్పకళా వేదికలో సీఎం రేవంత్ రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మాజీ మంత్రి విరుచుకుపడ్డారు. 30 నెలల పాలలో రూ. 30 వేల కోట్ల రైతుభరోసా నిధులను ఎగ్గొటారని, పైగా సభల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఏకంగా నాలుగు సార్లు రైతు భరోసా నిధులను ఎగ్గొట్టారని ఆరోపి ంచారు. 'మీ 30 నెలల ముదనష్టపు పాలనలో దాదాపు రూ. 30 వేల కోట్ల రైతుభరోసా ఎగ్గొట్టడమే కాకుండా మళ్లీ సభల పేరిట నాటకాలు ఆడటానికి ఏమాత్రం సిగ్గనిపిస్తలేదా? గత రెండున్నరేళ్లలో ఎగ్గొట్టిందే ఎక్కువ అని 70 లక్షల మంది రైతులు శాపనార్థాలు పెడుతుంటే.. ఆశీర్వాద సభల పేరిట డ్రామాలా? కేవలం ఒక్క బటన్ నొక్కి వేయాల్సిన రైతుభరోసాకు కూడా బహిరంగ సభ పెట్టే.. నీ పీఆర్ స్టంట్లు చూసి రైతులు అసహ్యించుకుంటున్నారు. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా నాలుగుసార్లు రైతుభరోసా ఎగ్గొట్టిన మీ ద్రోహాన్ని రైతులు మరిచిపోతారని అనుకోవడం మీ అవివేకమే. ప్రతి ఎకరానికి ఏడాదికి రూ. 15 వేలు ఇస్తానని గ్యారెంటీల గారడీ చేసి, చివరికి ఉన్నది ఊడగొట్టే దుస్థితి తెచ్చినందుకు ముందు ముక్కునేలకు రాయాలి. అరకొరగా ఒకటి, రెండు ఎకరాలకు వేసినట్టు చేసి చేతులు దులుపుకుంటున్న మీ పాపం మిమ్మల్ని నిరంతరం శాపంలా వెంటాడటం ఖాయం. ఇప్పటికే రూ. 50 వేల కోట్లతో చేయాల్సిన రెండులక్షల రుణమాఫీని, చారాణా కూడా చేయకుండా అధి కారంలోకి రాగానే అన్నదాత గొంతుకోశావు. 72 సార్లు నీ ఢిల్లీ టూర్లకు, పనికిరాని ఈ పబ్లిక్ పనిచేయవని గుర్తుపెట్టుకో.

## బండి సంజయ్‌కు
# ఊరట..
### కేసు కొట్టివేసిన కోర్టు



హైదరాబాద్: హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో నమోదైన కేసులో కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్‌కు ఊరట లభించింది. ఈ కేసును విచారించిన నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు బండి సంజయ్‌పై నమోదైన కేసును కొట్టివేసింది. హుజూరాబాద్ ఉప ఎన్నికల సందర్భంగా అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీ ఓటుకు రూ. 25 వేల వరకు ఇస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. అలాగే ఓటర్లకు రూ. 5 వేల చొప్పున ఇచ్చి, మిగిలిన మొత్తాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు పంచుకుంటున్నారని కూడా ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో హుజూరాబాద్ పోలీసులు బండి సంజయ్‌పై ఐపీసీ సెక్షన్లు 188, 171సీ, 505(2)తో పాటు ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 123(3ఏ) కింద కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో కేసును విచారించిన నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

## తెలంగాణను ఇబ్బంది పెట్టాలన్నదే
# కేంద్రం ఆలోచన
### : పొన్నం ప్రభాకర్



సిద్దిపేట, జూన్ 30: జిల్లాలోని హుస్నాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 17, 18 వార్డుల్లో కొనసాగుతున్న సర్ ఓటర్ సవరణ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎరువుల తయారీ, సరఫరా కేంద్రం పరిధిలోని అంశమన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఎరువులు తయారు చేసుకోరని తెలిపారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం లేదు కాబట్టి ఉద్దేశపూర్వకంగా సరఫరాలను తగ్గించి ఇబ్బందులు సృష్టిస్తోందని ఆరోపించారు. ఎరువుల సరఫరా భారతీయ జనతా పార్టీ(బీజేపీ) బాధ్యత అని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం తయారు చేసే ఎరువులతో పాటుగా తెలంగాణలో ఉన్న ఎరువుల ఫర్టిలైజర్ ఫ్యాక్టరీని తెలంగాణ రాష్ట్రానికి అప్పగించాలని మంత్రి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎరువుల కొరత ఏర్పడితే భారతీయ జనతా పార్టీ నాయకుల ఇళ్ల ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

### టీఎంసీకి షాక్.. ఆ కేసుపై అత్యవసర విచారణకు
# కోల్‌కతా హైకోర్టు



ఇంటర్నెట్ డెస్క్, జూన్ 30 : తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి కోల్‌కతా హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ బ్యాంక్ ఖాతాల ఫ్రీజింగ్‌ను సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యవసర విచారణ జరపాలన్న టీఎంసీ విజ్ఞప్తిని న్యాయస్థానం తిరస్కరించింది. టీఎంసీ బ్యాంక్ ఖాతాల నిలిపివేత కారణంగా పార్టీ కార్యకలాపాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని, తక్షణ విచారణ అవసరమని ఆ పార్టీ తరఫు న్యాయవాదులు న్యాయస్థానాన్ని కోరారు. అయితే ఈ అంశంలో ఎలాంటి అత్యవసర పరిస్థితి కనిపించడం లేదని పేర్కొంటూ కోల్‌కతా హైకోర్టు వెంటనే విచారణ చేపట్టేందుకు నిరాకరించింది. ఈ కేసును విచారించిన జస్టిస్ అమృతా సిన్హా సాధారణ లిస్టింగ్ ప్రక్రియ ప్రకారమే పిటిషన్ విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థల చర్యల నేపథ్యంలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు బ్యాంక్ ఖాతాలు స్తంభించిపోయాయి. ఖాతాలు ఫ్రీజ్ చేయడం వల్ల ఆ పార్టీ రోజువారీ కార్యకలాపాలు, ఉద్యోగుల చెల్లింపులు, సంస్థాగత వ్యయాలు, రాజకీయ కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన నిధుల వినియోగంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని టీఎంసీ న్యాయవాదులు వాదించారు. అయితే హైకోర్టు తక్షణ ఉపశమనం ఇవ్వడానికి నిరాకరించడంతో టీఎంసీ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. కేసు విచారణకు వచ్చే వరకు ఆ పార్టీ నేతలు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఇదిలా ఉండగా, కోల్‌కతా హైకోర్టు నిర్ణయం నేపథ్యంలో తదుపరి న్యాయపరమైన అవకాశాలను పరిశీలిస్తున్న తృణమూల్ కాంగ్రెస్ నాయకత్వం, అవసరమైతే సుప్రీంకోర్టు ఆశ్రయించే అంశంపై ఆలోచిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారం పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కేసు రెగ్యులర్ విచారణలో కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే
అంశంపై ఆసక్తి నెలకొంది.

# ప్రధాని మోదీకి ఫోన్ చెయ్..
### అమెరికా రాయబారి సర్జియో గోర్‌తో డొనాల్డ్ ట్రంప్..



అమెరికా : భారత ప్రధాని నరేంద్ర మోదీని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన స్నేహితుడు అం టూ ప్రపంచ వేదికలపై ఇప్పటికే పలుమార్లు చె ప్పిన సంగతి తెలిసిందే. తాజాగా వారి మధ్య ఉన్న స్నేహబంధాన్ని తెలియజేసే మరో ఘటన వెలుగులోకి వచ్చింది. అమెరికాలోని మ యా మీలో ఈ ఏడాది ఏప్రిల్ 11న ఈవెంట్ జరి గింది. ఈ సందర్భంగా భారత ప్రధాని మోదీకి ఫోన్ చేయాలని డొనాల్డ్ ట్రంప్ అనుకున్నారట. ఈ విషయాన్ని భారత్‌లోని అమెరికా రాయబారి సర్జియో గోర్ తెలిపారు. ఈ అంశాన్ని అమెరికా-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్య లీడర్‌షిప్ సమ్మిట్ వేదికగా గోర్ వెల్లడించారు. 'ఖఫీజ 327 ఈవెంట్ వేదిక వెనుక ఉన్నప్పుడు మోదీకి ఫోన్ చేద్దామని ట్రంప్ నాతో అన్నారు. ఆ సమయంలో భారత్‌లో ఉదయం 6 గంటలని, ఇది తగిన సమయం కాదని సూచించా. అయినా ట్రంప్ తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. మోదీ మేల్కొనే ఉంటారు, ఆయన కూడా నాలాగే తక్కువగా నిద్రపోతారని అన్నారు. ఆ తర్వాత ట్రంప్ వేదికపైకి వెళ్లాల్సి రావడంతో ఆ కాల్‌ను మరుసటి రోజుకు షెడ్యూల్ చేశారు' అని గోర్ తెలిపారు. ఈ ఘటన అమెరికా-భారత్ సంబంధాల్లో ఉన్న సాన్నిహిత్యాన్ని తెలియజేస్తోందని సర్జియో గోర్ చెప్పుకొచ్చారు. స్నేహం ఉన్నప్పుడు ప్రతి విషయాన్ని షెడ్యూల్ చేయాల్సిన అవసరం ఉండదని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు.

# పక్కగా భూ హక్కులకోసం రీసర్వే

**- భూ క్రయవిక్రయాల్లో మ్యాపులను అప్డేట్ చేయాలి**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్,జూన్,30,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి) పక్కగా భూ హక్కుల కోసం రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.మంగళవారం శివంపేట్ మండలం లోని బీక్యాతాండ లో ల్యాండ్ సర్వే డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో భూభారతి భూముల రిసర్వే గ్రామసభ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ,ఆర్డీవో ఎడి సర్వే ఎంపీడీవో గ్రామ సర్పంచ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ,శివంపేట మండలం 1946 సంవత్సరంలో రిసర్వే అయిందని, అప్పటి నుంచి చాలా సమస్యలు ఉన్నాయన్నారు. భూమి క్రయవిక్రయాల్లో మ్యాపులను కూడా అప్డేట్ చేయాల న్నారు.గ్రామాల్లో భూ నక్షల్లో సమస్యలను పరిశీలించి పరిష్కరి ంచేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు.భూ రీ సర్వే కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసి ప్రతి



భూ కమతానికి ఆన్లైన్ డిజిటలైజేషన్లో పొంద పరుస్తామన్నారు. ఏలాంటి భూ వివాదాలు లేకుండా చేసి,భూమికి భూధార్ ను అందించడం జరుగుతు ందన్నారు. భూ సమస్యలు లేకుండా చేయడమే దీని ఉద్దేశం అన్నారు.అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ,శాశ్వతంగా భూ సమస్యల పరిష్కారం కోసమే భూ



రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ల్యాండ్ సర్వే అధికారి ఎ . కిషన్,, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం అభివృద్ధికి ఒక లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన చేగుంట ఉపసర్పంచ్ రఫీ



చేగుంట జూన్ 30మెదక్ టుడే న్యూస్ చేగుంట మండలం చిన్న శివనూర్ గ్రామ శివాలయ అభివృద్ధికి తన వంతు సేవగారూ.1,00,000 (ఒక లక్ష రూపాయలు) విరాళంగా అందించిన చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ గ్రామ ప్రజలు మాట్లాడుతూమతాలకు అతీతంగా దేవాలయ అభివృద్ధికి సహకరించడం వారి విశాల హృదయానికినిదర్శనం.పరమేశ్వరుని అనుగ్రహం,శివకృప ఎల్లప్పుడూ వారి కుటుంబంపై ఉండాలని,వారుఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతోసుఖ సంతోషాలతో వర్ధిల్లాలని చిన్న శివనూర్ గ్రామ ప్రజలందరి తరపున ప్రత్యేక అభినందనలు తెలిపినారు

# అమీన్‌పూర్‌లో రూ. 5.20 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి






అమీన్‌పూర్, జూన్ 30:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని సన్‌వే ఓపస్ మరియు ప్రైడ్ పార్కు కాలనీలలో రూ. 5 కోట్ల 20 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆయనతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, పలు కీలక అంశాలను వివరించారు:సమగ్ర అభివృద్ధి లక్ష్యం: పటాన్‌చెరు, అమీన్‌పూర్ సర్కిళ్ల పరిధిలోని ప్రతి కాలనీని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.మౌలిక సదుపాయాలకు పెద్దపీట: ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు కేటాయిస్తూ.. సిసి రోడ్లు, డివైడర్లు, ఫుట్‌పాత్ నిర్మాణాలు, అత్యాధునిక మంచినీటి పైపులైన్లు, పార్కులు మరియు వీధి దీపాల ఏర్పాటుకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. అమీన్‌పూర్ ప్రస్థానం: అమీన్‌పూర్‌ను గ్రామపంచాయతీ స్థాయి నుంచి మున్సిపాలిటీగా, తద్వారా నగరపాలక సంస్థ దిశగా అభివృద్ధి చేస్తున్నామని, దశాబ్దాలుగా వేధిస్తున్న మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని గుర్తు చేశారు. త్వరితగతిన పనులు: అమీన్‌పూర్, బీరంగూడ పరిధిలో కొత్తగా వెలుస్తున్న కాలనీల్లోనూ మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులు ఈ అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, డిఈ వెంకటరమణ, మాజీ కౌన్సిలర్లు పట్లోళ్ల కల్పన ఉపేందర్ రెడ్డి, బిజిలి రాజు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కాట సునీత, కొల్లూరు గోపాల్, జగదీష్, చౌటకురి బాలరెడ్డి, కొల్లూరి యాదగిరి, చౌటకురి మహిపాల్ రెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రావణ్, జనరల్ సెక్రెటరీ వేణుగోపాల్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ లక్ష్మణ్ రెడ్డి, ట్రెజరర్ వెంకట సూరజ్, కాలనీ ప్రెసిడెంట్స్ , కాలనీ మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..





అమీన్‌పూర్, జూన్ 30:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ కాలనీలో సోమవారం సాయంత్రం ఒక అపార్ట్మెంట్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన బాధిత కుటుంబాన్ని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం సాయంత్రం పరామర్శించారు. ఘటన స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఘటన జరగడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ప్రతి అపార్ట్మెంట్ విధిగా అగ్ని ప్రమాద నిరోధక పరికరాలు సమకూర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ పాండురంగారెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, శ్రీకాంత్, నగర్, పాల్గొన్నారు.

# మహిళలు, బాలికల భద్రతకు మెదక్ షీ టీం నిరంతరం కృషి

**- జిల్లాలో 71 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని కౌన్సెలింగ్.. 12 ఈ-పెట్టీ కేసులు నమోదు**
**- జిల్లా వ్యాప్తంగా 42 అవగాహన కార్యక్రమాలు నిర్వహణ**
**వేధింపులకు గురైతే వెంటనే షీ టీంను సంప్రదించండి:**
**-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**

మెదక్,జూన్,30,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి) మహిళలు, బాలికల భద్రతకు మెదక్ జిల్లా పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలపై వేధింపులు, ఈవ్‌టీజింగ్, అసభ్య ప్రవర్తన, సైబర్ వేధింపులపై షీ టీం నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తోందని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు.షీ టీం జూన్ నెలలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీలు, నిఘా చర్యల్లో 71 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందని, నిబంధనలు ఉల్లంఘించిన 12 మందిపై ఈ-పెట్టీ కేసులు




నమోదు చేయడం జరిగిందని తెలిపారు.అలాగే మహిళలు, బాలికల్లో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు జిల్లా వ్యాప్తంగా 42 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో మహిళల భద్రత, అత్యవసర సేవలు, షీ టీం సేవలు, సైబర్ నేరాల నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే షీ టీం లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు, బాధితులకు తక్షణ సహాయం అందించి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మహిళల భద్రత కోసం ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని, వేధింపుల సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

# ఓటర్ల జాబితా సవరణపై బూత్ స్థాయి ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన కాట శ్రీనివాస్ గౌడ్





పటాన్‌చెరు, జూన్ 30:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి పటాన్‌చెరు నియోజకవర్గంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశాన్ని నిర్వహించింది. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి ప్రతినిధుల (బీ.ఎల్.ఏ) బాధ్యులతో ఆయన సుదీర్ఘంగా చర్చించారు.సమావేశంలో శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ కీలక సూచనలు:క్షేత్రస్థాయి పర్యవేక్షణ: ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బూత్ స్థాయి ప్రతినిధులు (బీ.ఎల్.ఏలు) క్షేత్రస్థాయిలో ఎంతో చురుకుగా పనిచేయాలి. వారి పనితీరును బీ.ఎల్.ఏ బాధ్యులు నిరంతరం పర్యవేక్షించాలి.అర్హులకు అవకాశం: అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో చేరేలా చూడటం మన ప్రాథమిక బాధ్యత. ఏ ఒక్క అర్హత కలిగిన ఓటరు పేరు కూడా జాబితా నుండి తొలగిపోకుండా జాగ్రత్త వహించాలి.నిరంతర మార్గదర్శకత్వం: ప్రతి బూత్‌లో జరుగుతున్న నమోదు ప్రక్రియను సమీక్షిస్తూ, అవసరమైన చోట ప్రతినిధులకు తగిన సూచనలు, మార్గదర్శకాలు అందించాలి.నిబంధనల అమలు: ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమ నిబంధనలకు అనుగుణంగా, పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి ఓటర్ల జాబితా ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, పటాన్చెరువు మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, రవీందర్, అమీన్పూర్ పట్టణ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ చంద్రారెడ్డి, కార్యకర్తలు మరియు బూత్ స్థాయి ప్రతినిధుల బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# గీతం విద్యార్థిని నివేదితకు గాంధీ ఫెలోషిప్

పటాన్‌చెరు, జూన్ 30:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి ప్రతిష్టాత్మక గాంధీ ఫెలోషిప్ ప్రోగ్రామ్ నకు, గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఎం.ఏ. ఎకనామిక్స్ విద్యార్థిని ఆర్. నివేదిక ఎంపికైంది. ఈ విషయాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయ వర్గాలు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించాయి. న్యూఢిల్లీలోని పిరమల్ ఫౌండేషన్ అందించే, జాతీయంగా గుర్తింపు పొందిన నాయకత్వ కార్యక్రమం ఇదని, సామాజిక పరివర్తనకు కట్టుబడి ఉన్న యువతలో మార్పును ప్రోత్సహిస్తుందని వివరించారు. గాంధీ ఫెలోషిప్ అనేది 23 నెలల పాటు సాగే ఒక పరివర్తనాత్మక నాయకత్వ ప్రయాణమన్నారు. ఇది యువ నాయకులను క్షేత్రస్థాయిలో పనిచేసేలా శక్తివంతం చేయడానికి, భారతదేశం అంతటా ప్రభుత్వ వ్యవస్థలను బలోపేతం చేయడానికి దోహదపడేలా రూపొందించినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమం నాయకత్వ అభివృద్ధి, వ్యక్తిగత ఎదుగుదల, సామాజిక ప్రభావాన్ని ఏకీకృతం చేసే ఒక ప్రత్యేక వేదికను అందిస్తుందన్నారు. ఇది ఫెలోలు సమాజానికి సేవ చేస్తూ, వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరిస్తూ, లోతైన ఆత్మపరిశీలన



పొందేందుకు వీలు కల్పిస్తుందని తెలిపారు.ఈ ప్రతిష్టాత్మక ఫెలోషిప్ నకు నివేదిత ఎంపిక కావడం, సామాజిక మార్పు, సమాజ భాగస్వామ్యం, బాధ్యతాయుతమైన నాయకత్వం పట్ల ఆమెకున్న అంకితభావాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఆమె సాధించిన ఈ విజయం, గీతంలో పెంపొందించిన సానుభూతి, సేవ, శ్రేష్ఠత వంటి విలువలకు నిదర్శనం గా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ అద్భుతమైన విజయం సాధించినందుకు విశ్వవిద్యాలయ నాయ కత్వం నివేదితను అభినందించడమే గాక, ఆమె ఈ ఫెలోషిప్ ద్వారా అర్థవంతమైన సేవలు అందిస్తూ, సమర్థవంతమైన నాయకురాలిగా ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తపరిచినట్టు తెలియజేశారు.అభ్యాసం, నాయకత్వం, సమాజ సేవతో కూడిన ఈ స్ఫూర్తిదా యకమైన ప్రయాణంలో నివేదిత మరిన్ని విజయాలు సాధించాలని గీతం నాయకత్వం ఆకాంక్షించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వడియారం పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**చేగుంట, జూన్ 30 మెదక్ టుడే న్యూస్** మండలం వడియారం గ్రామంలో పెద్దమ్మ తల్లి ఉత్సవాలలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి వడియారం గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రారంభోత్సవ ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం చెరుకు శ్రీనివాస్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని, నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, వడియారం గ్రామ సర్పంచ్ సాయి కుమార్ గౌడ్, వివిధ గ్రామాల ఉపసర్పంచులు రఫీ, ముగులయ్య, నీలం రెడ్డి, మాజీ సర్పంచ్ కాశబోయిన భాస్కర్, కాంగ్రెస్ నాయకులు సంద్రుగు సతీష్, సంద్రుగు శ్రీకాంత్, కౌంశెట్టి సతీష్, నలీల్ గౌడ్, నదీమ్,పుర్ర ఆగం, రాజేష్, గ్రామ వార్డు సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# షాద్‌నగర్‌లో ప్రతి ఓటరు (సర్) కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలి

**- మీ ఓటు -- మీ హక్కు**

**-- మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**

**(స్పెషల్ కరస్పాండెంట్)**

**షాద్‌నగర్,జూన్,30,మెదక్ టుడే న్యూస్:** భారత ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గంలోని ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా పాల్గొని తమ ఓటరు వివరాలను ధృవీకరించుకోవాలని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 22, 23 వార్డుల బూత్‌లను సందర్శించిన వారు, అక్కడ జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ( సర్) ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడి, ప్రతి ఒక్కరూ తమ పేరు, చిరునామా తదితర వివరాలను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైతే సవరణలు చేయించుకోవాలని సూచించారు.ప్రతి గ్రామం, వార్డు,



మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని, తమ కుటుంబ సభ్యులు, బంధువులు, పొరుగువారికి కూడా అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. "మీ ఓటు -- మీ హక్కు" అనే సందేశాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, 6వ వార్డు కౌన్సిలర్ రాజు నాయక్, కిషోర్ యాదవ్, అగ్గనూర్ రవితేజ, సురేష్, పరమేశ్వర్, బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు,ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుల దుహంకరణ సమాజానికి సవాళ్లు తాసిల్దార్ బాల్ లక్ష్మి



**చేగుంట జూన్ 30 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలంలోని చిట్టొజీ పల్లి గ్రామంలో, మంగళవారం నాడు చేగుంట తహసిల్దార్ బల్ లక్ష్మి ,సర్పంచ్ మద్ది నర్సిములు, , ఆధ్వర్యంలో గ్రామంలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు, తాసిల్దార్ మాట్లాడుతూ, ఎస్సీ కులస్తులను కులం పేరుతో దూషించిన, గుడిలో రాకుండా అడ్డుపడిన, వారి పైన, ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కేస్ కేసు నమోదు చేసి జైలుకు పంపించడంజరుగుతుందన్నారు.గ్రామంలో ఎవరైనా కులాంతర వివాహం చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వం తరుపున 50 వేల రూపాయలు నగదు,విదేశీ చదువుల,కొరకు రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ బల్ లక్ష్మి,మండల్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, వార్డెన్ రమేష్,గ్రామ సెక్రెటరీ, గ్రామ రెవిన్యూఆఫీసర్,సైదైయ్యా కానిస్టేబుల్ ,వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి అర్హుడూ తన ఓటు హక్కును కాపాడుకోవాలి

**-- ఎక్స్ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**

**(స్పెషల్ కరస్పాండెంట్)షాద్‌నగర్,జూన్,30,మెదక్ టుడే న్యూస్:** ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి అర్హుడూ తన ఓటు హక్కును కాపాడుకోవాలని ఎక్స్ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ గారు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ ( సర్) పేరుతో చేపడుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్న ఆయన, ఏ కారణం చేతనైనా అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించడం లేదా వారి హక్కుకు భంగం కలిగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అధికారులు పూర్తిస్థాయి పారదర్శకతతో, రాజకీయ పక్షపాతం లేకుండా



నిర్వహించాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామం, వార్డు, బూత్ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించాలని కోరారు. పేరు లేకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా వెంటనే సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి సరిదిద్దుకోవాలని సూచించారు.ప్రతి పౌరుడు తన ఓటు హక్కును పరిరక్షించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పిలుపునిచ్చారు.

## వర్షాకాలంలో హైడ్రో ప్లానింగ్‌తో సమస్యలు - జాగ్రత్తలు సూచిస్తున్న నిపుణులు



వర్షాకాలం ప్రారంభమైంది. ముందుముందు ఇంకా వానలు జోరుగా పడే అవకాశం ఉంది. అయితే ఈ కాలంలో రోగాలతో పాటు రోడ్లపై కూడా ఊహకందని ప్రమాదాలు జరుగుతుంటాయి. రహదారిపై పేరుకున్న నీళ్లే ప్రమాదాలు జరగటానికి కారణం. అందులో నీరు పొరలుగా ఉంటుంది. దాంతో వాహనచోదకులు వాహనంపై నియంత్రణ కోల్పోయేలా చేస్తుంది. ఈ పరిస్థితినే హైడ్రో ప్లానింగ్ అంటారు. దీని నుంచి అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు

హైడ్రో ప్లానింగ్ అంటే : సాధారణంగా వాహనం టైర్లు రోడ్డును గట్టిగా పట్టుకుని పరుగెడుతుంటాయి. దాని వల్లే ప్రయాణం భద్రంగా సాగుతుంది. కానీ వర్షం కురిసినప్పుడు పరిస్థితి భిన్నంగా ఉంటుంది. రోడ్డుపై పేరుకుపోయిన దుమ్ము, ఇంజిన్? ఆయిల్?, గ్రీజు, వంటి ఇంధన అవశేషాలు వర్షపు నీటితో కలిపోతాయి. అప్పుడు రోడ్డు జారు పొరగా మారిపోతుంది. ఒకవేళ నీటి పొర ఎక్కువగా ఉన్నప్పుడు టైర్లు నీటిపైనే జారుతూ వెళతాయి. ఆ సమయంలో వాహనాన్ని వేగంగా నడిపితే స్టీరింగ్?, బ్రేక్?లు సరిగా పనిచేయవు. ఫలితంగా వాహనం అదుపు తప్పుతుంది. ఈ పరిస్థితి కొన్ని సెకన్ల పాటే ఎదురవుతుంది. కానీ అప్పుడే అప్రమత్తంగా ఉంటే ప్రమాదం నుంటి బయటపడవచ్చని నిపుణులు అంటున్నారు.ప్రమాదాలు ఎక్కువగా జరిగేది ఇక్కడే! : ఈ హైడ్రో ప్లానింగ్ వల్ల ముఖ్యంగా జాతీయ రహదారులు, ఫ్లైఓవర్లు, ఎక్స్‌ప్రెస్‌వేలు, నీరు నిలిచే లోతట్టు ప్రాంతాల్లో ముప్పు ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే సాధారణంగా టైర్ల థ్రెడ్?లు రోడ్డుపై నీటిని పక్కకు నెట్టేస్తాయి. కానీ వర్షపు నీరు ఎక్కువగా నిలిచినప్పుడు అవి పనిచేయవు. అయితే చాలామంది భారీ వర్షాలు కురిసినప్పుడే హైడ్రో ప్లానింగ్ ఏర్పడుతుందని అనుకుంటారు. కానీ రోడ్డుపై సన్నటి నీటి పొర ఉన్నా అలా అవుతుందని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా వర్షం ప్రారంభమైన మొదటి 10 నిమిషాల్లోనే ఇలా జరిగే అవకాశం ఎక్కువగా ఉంది.గాబరా పడితే అంతే సంగతులు! : హైడ్రో ప్లానింగ్ ఏర్పడినప్పుడు చాలామంది డ్రైవర్లు చేసే పెద్ద తప్పు ఒక్కసారిగా బ్రేక్? వేస్తారు. లేదంటే స్టీరింగ్‌ను బలంగా తిప్పుతారు. దీనికి బదులుగా రోడ్డుపై నీరు నిలిచినప్పుడు యాక్సిలేటర్? నుంచి కాలు మెల్లగా తీసేయాలి. స్టీరింగ్?ను గట్టిగా పట్టుకుని అలాగే ఉంచాలి. ఒక్కసారిగా బ్రేక్? వేయకుండా వాహనం జారుతున్న దిశలోనే మెల్లగా స్టీరింగ్‌ను సర్దుబాటు చేయాలి. వాహనం వేగం తగ్గి టైర్లు మళ్లీ రోడ్డును పట్టుకునేవరకు అంతే ఉంచాలి.ఇలా చేస్తే మంచిది :దూరప్రాంతాలకు వెళ్తున్నప్పుడు అరిగిపోయిన టైర్లను వెంటనే మార్చేయాలివాహనాల టైర్లలో గాలి ఒత్తిడి సరిగ్గా ఉండేలా చూసుకోవాలిఒకవేళ రోడ్డుపై నీరు నిలిచిన ప్రాంతాలకు వీలైనంత దూరంగా ప్రయాణించాలితప్పనిసరిగా నీళ్లలోంచే వెళ్లాల్సి వస్తే ముందు వెళ్లే వాహనాన్ని గమనిస్తూ వెళ్లాలివైపర్లు, హెడ్‌లైట్లు సరిగా పనిచేసేలా చూసుకోవాలి

# అంకితభావంతో, క్రమశిక్షణతో, నిజాయితీ సేవలకు నిలువుటద్దం ప్రకాష్ రావు

**- జిల్లా పరిశ్రమల అధికారిగా ఆ శాఖకు వన్నెతెచ్చిన వ్యక్తి**

**మెదక్,జూన్,30,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)** జిల్లా పరిశ్రమల అధికారిని ఘనంగా సత్కరించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్అధికారులుజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అంకిత భావంతో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ జిల్లా పరిశ్రమల శాఖకు వన్నెతెచ్చిన వ్యక్తిగా ఆయన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ అన్నారు.మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో 30 సంవత్సరాల సుదీర్ఘకాలం పనిచేసి జిల్లా పరిశ్రమల అధికారిగా పదవీ విరమణ పొందుతున్న రాయల ప్రకాష్ రావు సన్మాన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ఇతర జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూపదవీ విరమణ ( రిటైర్మెంట్) అనేది జీవితంలో ఒక గొప్ప ఘట్టం. వారి సుదీర్ఘమైన శ్రమను, అనుభవాన్ని గుర్తించి అభినందించడానికి కొన్ని అద్భుతమైన వేదికగా నిలుస్తుంది అన్నారు ప్రభుత్వ సేవలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారిగా ఉద్యోగి పాత్ర ఎంతో విలువైనదని, పదవీ విరమణ పొందిన జిల్లా పరిశ్రమల అధికారి తమ విధి నిర్వహణలో నిష్కళంకమైన సేవలు, కర్తవ్యనిష్ఠ, మానవీయ విలువలను చాటుతూ పరిశ్రమల శాఖ ప్రతిష్ఠను పెంపొందించారని ప్రశంసించారు. ఉద్యోగ జీవితం ముగిసినా



సమాజానికి వారి అనుభవం, సేవా భావం మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారుఅనంతరం బంధువులు, జిల్లా పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు, స్నేహితులు, పూల బొకే శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయము 21 వ బ్రహ్మోత్సవ కార్యక్రమశీలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**చేగుంట జూన్ 30 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండల కేంద్రంలో శ్రీ కన్యకా పరమేశ్వరి 21వ



బ్రహ్మోత్సవాలు పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి. వారిని ఆలయ కమిటీ అధ్యక్షులు శాలువాతో సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ చేగుంట గ్రామ ప్రజలు మండల ప్రజలు దుబ్బాక నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తొడుపునూరి నగేష్, ఆలయ కమిటీ సభ్యులు,చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, చేగుంట ఉప సర్పంచ్ రఫీ వివిధ గ్రామల ఉపసర్పంచ్లు ముగులయ్య,నీలం రెడ్డి,గ్రామ వార్డు సభ్యులు,మాజీ సర్పంచ్ కాశబోయిన భాస్కర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయిత పరంజ్యోతి, సంద్రుగు సతీష్ సంద్రుగు శ్రీకాంత్,కౌంశెట్టి సతీష్, నలీల్ గౌడ్,అయిత రఘురాములు, పుర్ర ఆగం,రాజేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెదక్ టుడే దిన పత్రిక

బుధవారం, 01 జూలై 2026

# సిగాచి బాధితులకు ఇచ్చిన మాటేది?

**- సీఎం రేవంత్ రెడ్డి హామీపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆగ్రహం**
**- పటాన్‌చెరు లో సిగాచి మృతులకు ఘన నివాళి**






పటాన్‌చెరు, జూన్ 30:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పాశమైలారం సిగాచి పరిశ్రమ ప్రమాదం జరిగి నేటికి సరిగ్గా ఏడాది పూర్తయింది. ఈ దుర్ఘటనలో మరణించిన కార్మికుల కుటుంబాలకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం, పరిశ్రమ యాజమాన్యం ఘోరంగా విఫలమయ్యాయని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ధ్వజమెత్తారు.

సీఎం హామీ ఏమైంది?ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం బిపిఎల్ చౌరస్తాలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో మృతుల చిత్రపటాలకు ఎమ్మెల్యే నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రమాదం జరిగిన సమయంలో సంఘటనా స్థలానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మృతి చెందిన ప్రతి కార్మికుడి కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇస్తామని స్వయంగా ప్రకటించారు. ఏడాది గడిచినా ఆ హామీ అమలుకు నోచుకోకపోవడం సిగ్గుచేటు" అని మండిపడ్డారు.

యాజమాన్యానికి కొమ్ముకాస్తున్న ప్రభుత్వం: ప్రమాదానికి కారణమైన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రభుత్వం యాజమాన్యానికి బంటులా మారిందని, బాధితులు న్యాయం కోసం కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాన డిమాండ్లు:ప్రకటించినట్లుగా రూ. కోటి నష్టపరిహారం చెల్లించాలి.బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.కుటుంబాలకు జీవితాంతం పెన్షన్ కల్పించాలి.

పోరాటం ఆగదు:మంత్రి వివేక్ వెంకటస్వామి రూ. 60 లక్షల పరిహారం ఇచ్చామని చెబుతున్న మాటలు అసత్యమని, సెబీ నిబంధనల ప్రకారం రూ. 118 కోట్లు చెల్లించాల్సి ఉందని జీఎంఆర్ గుర్తు చేశారు. బీఆర్ఎస్ ఒత్తిడి వల్లే ప్రభుత్వం రూ. 25 లక్షలు ఇచ్చిందని చెప్పారు. బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు తమ పార్టీ తరపున నిరంతర పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గం ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ జడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ కార్పొరేటర్స్,నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన తహసిల్దార్



తుర్కపల్లి ,జూన్ 30
తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామంలో నిర్వహిస్తున్న సర్ కార్యక్రమాన్ని తహసిల్దార్ రవికుమార్ పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో సర్ ప్రక్రియ నిర్వహించబడుతుందని ,స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం పై బీఎల్ఓ లతో కలిసి ఎన్యుమరేషన్ ఫారంలను ఓటర్లకు అందజేస్తున్నట్లు తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అర్హులైన ప్రతి పౌరునికి ఓటరు జాబితాలో చేర్చి, అనర్హులను జాబితా నుండి లేకుండా ఉండేందుకు జూన్ 25 నుండి జూలై 24 వ తేదీ వరకు బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారంలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తిరిగి వాటిని పూర్తిచేసి అందజేయాలని కోరారు. ఈ ప్రక్రియను బిఎల్వోలు పారదర్శకంగా నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రఘు రామారావు, జిపిఓ వెంకటేశం పాల్గొన్నారు

# అప్పుడు ఒక న్యాయం.. ఇప్పుడు ఒక న్యాయమా? అమీన్‌పూర్ ప్రభుత్వ భూమిలో కంటైనర్‌పై రెవెన్యూ మౌనం ఎందుకు ?








అమీన్‌పూర్, జూన్ 30: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
అమీన్‌పూర్ మండల పరిధిలోని ప్రభుత్వ సర్వే నంబర్ 1056లో ప్రభుత్వ భూమి పరిరక్షణ విషయంలో రెవెన్యూ అధికారుల తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకే భూమి విషయంలో అధికారులు వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు తావిస్తోంది.అసలేం జరిగింది?గతంలో ఈ సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమిలో జరిగిన అక్రమ కట్టడాలు, కాంపౌండ్ వాల్స్‌ను అప్పటి ఎమ్మార్వో జేసీబీలతో కూల్చివేశారు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఒక కంటైనర్‌ను కూడా తొలగించాలని ఆదేశించినప్పటికీ, స్థానికంగా ఉన్న వారు కోరడంతో కొంత సమయం ఇచ్చారు. అయితే, రోజుల తరబడి సమయం గడుస్తున్నా, ఆ కంటైనర్ ఇప్పటికీ అక్కడే తిష్ట వేసి ఉండటంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు.మౌనం వెనుక ఉన్న మతలబు ఏంటి?ప్రస్తుత ఎమ్మార్వో వెంకటేష్ దీనిపై ఎందుకు స్పందించడం లేదని స్థానికులు నిలదీస్తున్నారు. "చిన్నపాటి నిర్మాణాలు చేపడితే జేసీబీలతో వచ్చి కూల్చివేసే రెవెన్యూ అధికారులు, ప్రభుత్వ స్థలంలో నెలల తరబడి ఉన్న కంటైనర్ కనిపించడం లేదా?" అని వారు ఆరోపిస్తున్నారు. గతంలో అదే భూమిలోని నిర్మాణాలను కూల్చిన అధికారులు, ఇప్పుడు ఈ కంటైనర్ విషయంలో ఎందుకు మౌనంగా ఉంటున్నారు? దీని వెనుక ఉన్న మతలబు ఏంటని ప్రజలు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు.అధికారులు స్పందించాలి: స్థానికుల డిమాండ్ప్రభుత్వ భూమిని ఆక్రమించి కంటైనర్‌ను ఉంచడం వల్ల సామాన్యులకు తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు మరియు రెవెన్యూ శాఖ స్పందించి, తక్షణమే సదరు కంటైనర్‌ను తొలగించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రెవెన్యూ యంత్రాంగం పక్షపాత వైఖరిని వీడి, కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.


# ఆధార్ జిల్లా ఉత్తమ ఆపరేటర్‌గా ఉదయశ్రీకి గుర్తింపు.




మేడ్చల్ జిల్లా, ) :- మెడ్చల్ జిల్లా ఉత్తమ 'ఆధార్' ఆపరేటర్‌గా ఉదయశ్రీకి గుర్తింపు.తెలంగాణ ప్రభుత్వం సమగ్ర శిక్షా ఆధార్ కార్యక్రమంలో భాగంగా,మెడ్చల్ జిల్లా విద్యాశాఖ 'ఉత్తమ ఆధార్ ఆపరేటర్ – 2025' అవార్డును ఉదయశ్రీకి ప్రదానం చేసింది.జిల్లావ్యాప్తంగా పాఠశాలలను సందర్శించి, అత్యధిక సంఖ్యలో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేయడంలో ఆమె చూపిన చొరవ అభినందనీయం.క్షేత్రస్థాయిలో ఆమె చేస్తున్న ఈ కృషికీ అవార్డుతో బహూకరించి ఉదయశ్రీ ని అభినందించారు.

# రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత.

**- నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామంలోని రైతు వేదికలో వర్చువల్‌గా రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం**
**- రైతు భరోసా సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ప్రతిమా సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, తాసిల్దార్ శ్రీనివాస్ సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీక్షించిన రైతులు**





మెదక్,జూన్,30,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)
ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యతనిస్తుందని, అందులో భాగంగానే ఇటీవల విత్తనమేళాలు నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుందని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు .మంగళవారం హైదరాబాదు నుంచి ప్రతి రైతుకు ఎకరానికి రూ.12000 పంట పెట్టుబడి సాయంను వారి ఖాతాల్లో జమ చేసే రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామంలోని రైతు వేదికలో రైతు భరోసా విడుదల వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, డివిజన్ స్థాయి అధికారి, మండల స్థాయి అధికారి , ఏఈవోలు తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ రైతులతో కలిసి టీవీలో వీక్షించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, పలు శాఖల ఉన్నతాధికారులు హైదరాబాద్ నుంచి రైతు భరోసా కార్యక్రమంలో తమ ప్రసంగాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఈ వేదికగా రైతులకు ఎల్‌నినో ప్రభావం, పంటల మార్పిడి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు విధానాలు,ఆయిల్ ఫాం పంటల నిర్వహణ, తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ పద్ధతులను పిపిటి ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, ఏ డి ఏ సంధ్య, ఏవో దీపిక, టెక్నికల్ శ్రీదేవి, వ్యవసాయ విస్తరణ అధికారి గ్రామ సర్పంచ్ ఇతర ప్రజాప్రతినిధులు, నేతలు, రైతులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శశాంత్ శాంత్.

కీసర, (జూన్ 30) :- మేడ్చల్ జిల్లా కీసర మున్సిపాలిటీ పరిధిలోని హకీంపేట్ గ్రామంలో ఎస్.ఐ.ఆర్ పై ప్రజల్లో అవగాహన కలిగిస్తూ ప్రజలకు సేవలు చేస్తూ అధికారులకు తోడుగా ఉండి ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రజల మధ్యనే ఉంటూ సేవలు చేస్తూ సేవలోనే నిమగ్నం అయిపోయారు. డిసిసి అధ్యక్షుడు ఆదేశానుసారం సూచ తప్పకుండా ఆదేశాలను పాటిస్తే ఆయన మాటలను చేసావహిస్తూ ప్రజల్లోనే మమేకమే ముందుకు సాగుతున్నారు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శశాంక్ ఇలాంటి నాయకుడు మాకు తోడుగా ఉండి మాకు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు గాను ఆయనలాంటి నాయకులకు ఎల్లప్పుడూ ముందుండి నడిపించాలని స్థానికులు కోరుకుంటున్నారు.



# ప్రత్యేక ఓటర్ల సవరణ పేరుతో ఓటర్ల తొలగింపు రాజకీయ కుట్ర: ప్రొఫెసర్ వినాయక రెడ్డి

వరంగల్, జూన్ 30 ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో అర్హులైన ఓటర్లను జాబితా నుంచి తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్య అని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక (టీఎస్‌డీఎఫ్) రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి ఆరోపించారు.ప్రత్యేక ఓటర్ల సవరణపై "రాజ్యాంగం కల్పించిన ఓటర్ల హక్కులను కాపాడుకుందాం" అనే అంశంపై టీఎస్‌డీఎఫ్ ఆధ్వర్యంలో వరంగల్ అండర్‌బ్రిడ్జి సమీపంలోని ఓంకార్ భవన్‌లో ఎన్. రెడ్డి హంసారెడ్డి అధ్యక్షతన మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ వినాయక రెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక ఓటర్ల సవరణ పేరుతో ఓటర్ల తొలగింపునకు శ్రీకారం చుట్టారని విమర్శించారు. గతంలో వివిధ రాష్ట్రాల్లో జరిగిన ప్రత్యేక సవరణల్లో లక్షలాది ఓట్లు తొలగించబడ్డాయని, ఇప్పుడు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా అదే విధానాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందని, అదనపు నిరూపణ పత్రాలు కోరడం సమంజసం కాదన్నారు.




రాష్ట్రంలో ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా సర్వేలో పారదర్శకత పాటించాలని, సర్వే గడువును పొడిగించాలని, మ్యాపింగ్ కాని ఓటర్లకు కూడా ఎన్యుమరేటర్ ఫారాలు అందించాలని డిమాండ్ చేశారు.ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలను ప్రజాస్వామ్యవాదులు, వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాధగోని రవి, న్యూ డెమోక్రసీ అధికార ప్రతినిధి జేవీ చలపతిరావు, ఆర్ఎస్‌పీ రాష్ట్ర కార్యదర్శి జూపల్లి జానకిరాములు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్ రవి కుమార్ ను సన్మానించిన : ఇంజ మహేష్ మాదిగ



రాజపేట జూన్ 30 యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం నూతన తహసిల్దార్ జి రవికుమార్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం రాజపేట తహసిల్దార్ కార్యాలయంలో.. ఎం ఈ ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు.. ఇంజ మహేష్ మాదిగ శాలువాతో సత్కరించి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ.. రామ గళ్ళ కృష్ణ, ఇంజ శ్రీరాములు, ఇంజ ఎలేందర్, చేర్యాల చందు తదితరులు పాల్గొన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..